

## కొచ్చెర్లకోట వెంకట సుబ్బారావు

"అయ్యగారూ! మూణ్ణాళ్లనుంచి ముద్దెత్తలేదు. పొట్ట చేత పట్టుకొని ఊరూర, తిరుగుతిన్నా. ధర్మప్రభువులు తవరని తెలిసి వచ్చా. ఏదో పని చూపించి పున్యం కట్టుకోండి. తవరి పేరు చెప్పుకొని బతుకుతా"

రావులు చాలా దీనంగా అర్థించాడు. అతడ్ని ఒకసారి తేరిపార చూశాడు ధర్మయ్య. తారు డబ్బాలో ముంచినట్టు నల్లగా నిగ నిగలాడుతున్నది అతని ముఖం. అదే వర్చస్సుతో పెద్దగా ఆచ్ఛాదన లేని అతని శరీరం, కాయకష్టానికి అలవాటు పడ్డట్టు ఉన్న అతని చేతులు, కళ్ళలో దైన్యం.

"నువ్వు ఎవరో ఏమిటో తెలుసుకోకుండా పని యివ్వటం ఎలా చెప్పు?"

"నన్ను రావులూ అంటారండీ, మాది చల్లగూడెం. ఇక్కణ్ణించి ఓ పరుగు దూరం. ఏడాది పొడుగునా ఊళ్లో పనుండదు. అందుకే ఎక్కడైనా పాలేరుగా కుదిరితే తిండి గడిచిపోతాదని తవరి దగ్గరికి వచ్చా. తమరే దయ చూపాలి. నమ్మకంగా పని చేస్తా."

రావులు చూట్టానికి నమ్మకస్థుడుగానే కనబడుతున్నాడు. కానీ ఎవరు ఎటువంటి వాళ్లో ముఖం చూసి చెప్పటం కష్టం కదా! అందుకే ధర్మయ్య తటపటాయిస్తున్నాడు.

"ఏరా రావులూ! ఇక్కడున్నావేమిటి?" అంటూ పలకరించాడు పానకాలు.

"పని వెతుక్కుంటూ వచ్చా దొర" రావులు చేతులు జోడించి వినయంగా సమాధానం చెప్పాడు.

"దానికేం వుంది? నీకు ఎక్కడా పని దొరక్కపోతే మా యింటి కొచ్చెయ్యి. అదిగో ఆ చింతమానుకు ఎదురుగా వున్న ఇల్లే మాది" అంటూ పానకాలు చక్కాపోయాడు.

ధర్మయ్యకు చిర్రెత్తుకొచ్చింది. చెట్టంత మనిషి, ఊరు సర్పంచి తను యిక్కడ వుండగా తనని లెక్క చెయ్యకుండా ఎదురు బేరం పెడతాడా! ఎక్కడా పని దొరక్కపోతే వీడికి పని చూపిస్తాడా! అంటే తను ఎవరికీ సాయం చెయ్యని ఓ వెధవ అయినట్టూ వాడే పెద్ద ధర్మాత్ముడయినట్టు! అయినా ఈ రావులు వాడికెలా తెలుసు?

"ఏరా రావులూ! ఆయన నీకెలా తెలుసు"

"ఓ పాలి మా ఊరు ఏదో పనిబడి వచ్చారు. ఆయనకు నేను బండి కట్టా."

ధర్మయ్య ఆలోచనలో పడ్డాడు. అయితే రావులు బొత్తిగా అడ్రసు లేని వాడు కాదన్న మాట. పనిలో పెట్టుకుంటే వచ్చే నష్టమేమి లేదు. ఇప్పుడు వీణ్ణి కాదు పొమ్మంటే ఆ పానకాలు వీడికి పని చూపిస్తాడు. తనని చులకనగా చూస్తాడు. వాడికి ఆ అవకాశం యివ్వకూడదు.

"చూడు రావులూ! నీకేమి బెంగలేదు. మా యింట్లోనే ఉందువు గాని, నీకు తిండికీ బట్టకూ

లోటు రాకుండా నేను చూసుకుంటా ధర్మయ్య హామీ యిచ్చాడు

రావులు ఆ రోజే పాలేరుగా ధర్మయ్య యింట్లో చేరిపోయాడు

రావులు ఉదయమే లేచి గొడ్ల దగ్గర పని చూసుకొని పది గంటలకల్లా దగ్గరలో వున్న క్వారీకి వెళ్ళేవాడు ధర్మయ్య ఆ క్వారీకి కాంట్రాక్టరు అక్కడ వందల కొద్దీ జనం పగలంతా రాళ్ళు కొడుతుంటారు రాత్రిళ్ళు అక్కడే వేసుకున్న చుట్టు గుడిసెల్లో కలో గంజో తాగి కాలం వెళ్ళబుచ్చుతుంటారు ఉన్న ఊళ్ళో పనిలేకపోవటం వల్ల కూలిజనం పొట్టచేత బట్టుకొని తండాగా బయలుదేరుతారు కాంట్రాక్టర్లు తండా మేస్త్రీతో మంతనాలు జరిపి నెలల తరబడి క్వారీలో పని చేయిస్తారు తండాతో ఒప్పందం కుదరగానే కొంత సైకం అడ్వాన్సుగా ముట్ట చెబుతారు ఆ డబ్బుతో ఓ వారం రోజులు మైమరచి వాళ్ళు ఆనందం అనుభవిస్తారు దాంతో ప్రారంభమౌతాయి వాళ్ళ అసలు పాట్లు ఎంత కష్టపడ్డా వాళ్ళ కొచ్చేకూలి గంజినీళ్ళకే సరిపోదు ఇహ కాంట్రాక్టరు అడ్వాన్సుగా యిచ్చింది ఎలా తీర్చగలరు? అందుకే సంవత్సరాల తరబడి వాళ్ళు అలా వెట్టి చాకిరీ చెయ్యవల్సిందే!

రావులు వాళ్ళ అగచాట్లు చూసి జాలి పడేవాడు అతనికి ధర్మయ్య యింట్లో తలదాచుకునేందుకు కాస్త చోటైనా ఉంది కానీ ఈ తండా జనానికి ఆ అవకాశమూ లేదు వేసవిలో వచ్చే గాలి దుమారానికి ఎండాకుల్లా విలవిల లాడి పోయేవారు వర్షంలో చలిలో నానా అగచాట్లు పడుతుండేవారు

పొట్టచేత బట్టుకొని ఒక చోట నుంచి మరో చోటికి కూలి వెతుక్కుంటూ తిరిగే ఈ తండాని చూస్తుంటే మానవుడు సాధించిన ప్రగతి యిట్టే అర్థమౌతుంది ఆది మానవుడికీ ఆధునిక మానవుడికీ ఏమీ వ్యత్యాసం లేదేమో అనిపిస్తుంది

నల్ల వాళ్ళైన కాంట్రాక్టర్లు తెల్లవారి కంటే క్రూరంగా తమ రక్తాన్ని పీలుస్తుంటే బదులు చెప్పలేకా, తప్పించుకొని పారిపోలేకా, బానిస బ్రతుకు ఈడుస్తున్న ఈ జనానికి, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 40 ఏళ్ళు అయిందని తెలియదు తెలిసినా వాళ్ళకు ఒరిగిందేమిటి?

రావులు చాలా సార్లు ఈ జనాన్ని గురించి ధర్మయ్యని అడుగుతుండే వాడు ఆయన వాళ్ళ పట్ల సానుభూతిగా అనేవాడు రావులూ! మనం ఏం చేస్తాం చెప్పు. మనిషి అలవాట్లకు బానిస, కష్టం చేసిన సొమ్మంతా తాగేస్తారు రేపటి గురించి ఆలోచించరు మనం చెప్పినా వాళ్ళ తలకెక్కదు ఎంత కూలిస్తే మాత్రం వాళ్ళకు తృప్తి ఎక్కడ? తాగుడుకు మిత మెక్కడ? నేను వాళ్ళ కూలీ పెంచుదామనే అనుకుంటా నేను కూలి పెంచితే క్వారీ రాయికి రేటు పెరుగుతుంది కానీ వాళ్ళు బాగుపడరు పెంచితే మన దగ్గర కొనే వాళ్ళు ఉండరు వాళ్ళకు కూలి ఉండదు దొరికే ఈ గంజి దొరకదు వాళ్ళ మీదున్న జాలితో ఈ కంట్రాక్టు పని చేస్తున్నా తప్పితే నాకెందుకు చెప్పు లాభాలు లేని ఈ శ్రమ అంచేత వాళ్ళ గురించి నువ్వు ఎక్కువగా ఆలోచించకు కొన్ని బ్రతుకులు అలా తెల్లారి పోవాల్సిందే మనం వాళ్ళను బాగు చేయలేం నా మాట విని నువ్వయినా మంచిగా డబ్బు కూడబెట్టు రేపు అక్కర వచ్చినప్పుడు అడ్డుపడుతుంది అక్కడా యిక్కడా ఎందుకు? నీ జీతం నా దగ్గరే వుంచుతా అవసరం వచ్చినప్పుడు పువ్వుల్లో పెట్టి యిస్తా

రావులు ధర్మయ్య మాటలకు ఊ కొట్టాడు పెట్టిన తిండి తిని జీతం ఆసామి దగ్గరే దాస్తుండేవాడు చెప్పిన పని కాదనకుండా చేసుకొచ్చేవాడు ధర్మయ్యకు అతడంటే గురి కుదిరింది అటు కాంట్రాక్టు పనిలోనూ యిటు వ్యవసాయంలోనూ బాగా కలిసి వచ్చింది

ఓ రోజు రావులు మెలికలు తిరుగుతూ అన్నాడు–

దొరా! నాకు మా అయ్య నుండి కబురొచ్చింది నా మేనత్త కూతురుతో మనువు కుదిరింది నేను మావూరు వెళ్ళిపోతా తవరు నా సైకం యిప్పిస్తే ఓ యింటివాణ్ణి అవుతా

ధర్మయ్య ఆలోచనల్లో పడ్డాడు. నమ్మకంగా పని చేసే వీడు వెళ్ళిపోతే మళ్ళీ యిలాంటి వాడు దొరకడం కష్టం పోరూ పొక్కూ లేకుండా యింటా బయటా పని చక్కబెడుతున్నాడు ఇప్పుడు వీణ్ణి వదిలితే ఎలా? రావులూ! నీకు నిండా పాతికేళ్ళు లేవు, అప్పుడే పెళ్ళేమిటి? ఇంకో సంవత్సరం ఆగు, బాగా డబ్బు సంపాయించుకో, ఝామ్ ఝామని నీ పెళ్ళి నేను జరిపిస్తా నువ్వూ నీ పెళ్ళాం మా యింట్లోనే వుండి పోవచ్చు అంటూ నచ్చ చెప్పాడు

కానీ రావులు వెళ్ళి పోవటానికే నిశ్చయించుకున్నాడు ఎంత చెప్పినా వినిపించుకొనేట్టు లేదు పోనీ డబ్బైనా యివ్వకుంటే పెళ్ళి ఆలోచన మానేస్తాడేమోనని అనుకున్నాడు.

రావులూ! నువ్వు అంతగా కాదూ అంటే సరే నీ యిష్టం కానీ నువ్వు పెళ్ళి చేసుకొని తిన్నగా ఇక్కడకు వచ్చేయాలి అప్పుడే నీకు సైకం యిచ్చేది

అలా అంటే ఎలా దొరా? ఎయ్యి రూపాయిలు తవరు నాకు బాకీ వుండారు నేను ఆ డబ్బు తీసుకోవాలి మనువాడాలి నాకు గుబులుగా వుంది ఒక్క ఛనం నేను ఈడ వుండలేను, నా డబ్బు నాకు ఇచ్చెయ్యండి నేను పోతా అంటూ రావులు కచ్చితంగా అడిగేసాడు

ధర్మయ్యకు గుండెల్లో సన్నగా మంట బయలుదేరింది వాడు నా దగ్గర డబ్బు దాచుకున్నాడు నిజమే! కానీ ఇంత నిక్కచ్చిగా డబ్బు యిచ్చేమని అడగటమే! పైగా బాకీ అంటూ నిలదీస్తాడా! వీడికి తను లొంగి పోవాలా! లాభం లేదు, తను లొంగిపోకూడదు

నువ్వు వెయ్యి దాచుకొన్నావో వంద దాచుకొన్నావో లెక్క చూడాలి మన లెక్కలు రాసే పంతులుగారు సెలవలో ఉన్నారు కాబట్టి నువ్వు కొన్నాళ్ళు ఆగు ఆ తర్వాత చూద్దాం రేపు రేపంటూ దాటేస్తే అన్నా రావులు వుండి పోతాడేమోనని ఆలోచించాడు కానీ రావులు ససేమిరా కుదరదన్నాడు

అయ్యా! నేను కొండ గుర్తు లెట్టుకొన్నా, దాని ప్రకారం తమరు నాకు డబ్బు చెల్లకట్టెయ్యచ్చు మన వసారా గోడ మీద బొగ్గుతో గీతలు గీసా, కావాలంటే రండి, తవరు చూద్దురుగానీ అంటూ రావులు విషయం సాగదీసాడు

# నెం. 1 షాలిని!



అన్ని రంగాలలోను మహిళలు ముందంజ వేస్తున్న విషయం అందరికీ విదితమే. ఈ ఏడాది జరిగిన సివిల్ సర్వీసు పరీక్షలలో షాలిని చాట్రా విజయం సాధించి మహిళా లోకం గర్వించదగిన స్థాయిని అందుకోబోతున్నదట. మంచి విద్యావంతులైన కుటుంబంలో జన్మించిన షాలినికి ఈ విజయం లెక్కలోనిది కాదేమో!

ఈమె తండ్రి పి. పి. చాట్రా హర్యానాలో ఐ. ఎ. ఎస్. క్యాడర్‌లో పని చేస్తున్నారు. కాగా తల్లి మంచి చదువే చదివారు కాని యింటికే పరిమితమైపోయారు, కూతురి భవిష్యత్తు గురించి కలలు కంటూ. తల్లి కలలను నిజం చేసిన షాలిని ఫిలాసఫీలో ఎం. ఎ. పట్టం పొందింది.

1967 జూన్ 6న జన్మించిన షాలినికి ముందు ముందు మంచి భవిష్యత్తు వుందని ఆశించాలి!

తను ఏమో అనుకున్నాడు రావులు అఖండుడే తన దగ్గర దాచుకున్న సొమ్ము అణా పైసలతో సహా లెక్క కట్టాడు చదువురాని వాడు ఈ మతలబులు తెలియవనుకున్నాడు ఇప్పుడు డబ్బు యివ్వక పోతే తనని పది మందిలో యాగీ చేసినా చేస్తాడు కాబట్టి తప్పించుకోవడం కష్టం అందుకే డబ్బు యిచ్చేయడమే శ్రేయస్కరం అందుకే ఇనుప బీరువాలోంచి డబ్బు తీసి లెక్కకట్టి వాడి చేతుల్లో పెట్టాడు సొమ్ము చూసి రావులు గుమ్మైపోయాడు

తమరు దర్మ ప్రభువులు, పనోడి కష్టం అర్థం చేసుకున్నారు తమరు లాంటోళ్ళు వుండ బట్టే దరమం యింకా బతికుంది అంటూ రెండు చేతులెత్తి దండం పెట్టాడు

'రావులూ! నీ కష్టం నా కెందుకు చెప్పు? అందరూ సుఖంగా వుంటేనే దేశంలో శాంతి భద్రతలు ఉండేది నువ్వు హాయిగా వెళ్ళు పెళ్ళి చేసుకో ఈ అయ్య గుర్తుంటే మళ్ళీ వచ్చి పనిలో చేరు సంతోషంగా చేర్చుకుంటా ధర్మయ్య మాటలకు రావులు మరోసారి నమస్కరించాడు

'అయ్యా! తమరు గొప్పోళ్ళు నేనా పేదోణ్ణి తవరులాంటి వోళ్ళని రమ్మనటానికి భయంగా వుంది అయినా అడుగుతున్నా తమరు నా పెళ్ళికి రండయ్యా!'' రావులు యింకా మెలికలు తిరుగుతునే ఉన్నాడు పెళ్ళి చూసేదేమిట్రా? నిన్ను చూస్తే తెలియటంలా ఆ పెళ్ళికళ అయినా ఈ రోజుల్లో పెళ్ళంటే సినిమా చూసినంత సేపు పట్టదు మా రోజుల్లో ఐదురోజులు ఘనంగా చేసేవారు పెళ్ళి ఆరు నెలలుందనగా పెళ్ళి కొడుక్కి మినప సున్నుండలూ వెన్నా పెట్టి వస్తాదులా తయారు చేసేవాళ్ళు నువ్వు చూడు ఎట్లా ఉన్నావో! ఎందుకు పనికొస్తావ్రా మీరు?''

''మరీ అలా కొట్టి పారెయ్యకండి ''

''అయితే ఓ పందెం కాద్దాంరా''

' ఏంటి దొరా! నాతో మీకు పందెం!''

'నేను నీ వయస్సులో వుండగా ఈ జిల్లాలోనే పరుగు పందాల్లో ఫస్టు వచ్చా ఆ రోజుల్లో ఎవ్వడూ నాతో పరుగెత్త లేక పోయేవాళ్ళు ఈ రోజెందుకో మళ్ళా పరుగెత్తాలనిపిస్తోంది ఈ పండు వెన్నెల్లో ఈ చల్లని వాతావరణం చూస్తుంటే నాలో ఉత్సాహం ఉరకలు వేస్తోంది అందుకని యిక్కణ్ణుంచి మనమిద్దరం రచ్చబండదాకా పరుగుతీద్దాం ఎవరు ముందువస్తారో చూద్దాం నువ్వు గెలిచావనుకో ఈ వెయ్యికి మరో వెయ్యియిస్తా నేను ముందొస్తే నీకిచ్చిన వెయ్యి తిరిగి నాకిచ్చేసి పోవాలి, సరేనా?''

''ఇదేటి పందెం దొరా! నేను తమరితో పరుగు తీయటమేంటి? ఎవరైనా చూస్తే నవ్వుతారు నేనా వయసులో వున్నవాణ్ణి, మీరా వయసు మళ్ళినోళ్ళు తమరి డబ్బు కాజేయటానికి నేనే

## క్షణికం

అంబరాన! హరివిల్లు
యవ్వనపు విరిజల్లు!
ఏడు రంగుల సమ్మేళనం!
ఎద పొంగుల సంబరం!
సురచాపానికి, ఎదురు సూరీడు!
సుమశరుడే, ఎదురౌ స్వప్నరేడు!
నింగిలో, కొన్ని క్షణాలే ఇంద్రధనసు!
జీవితాన, కొన్ని రోజులే ఈ వయసు!

– దాసరి విజయ

## దొంగ

యిలా అన్నానని అనుకుంటారు వద్దుబాబు నావల్లకాదు''

రావులు ఎంత నచ్చ చెప్పినా ధర్మయ్య ఒప్పుకోలేదు పట్టుపట్టాడు

''కాదురా ఈ ఒక్క కోరిక తీర్చు డబ్బు పోతుందని నీకు భయంవద్దు ఏదో మాట వరసకు అన్నానుగానీ నువ్వు ఓడిపోయినా నీ డబ్బు నేను తీసుకోను. నువ్వు గెలిస్తే మాత్రం నా మాట ప్రకారం మరో వెయ్యి రూపాయిలు నేను బహుమానంగా యిస్తా, నాకెందుకో పందెం కాయాలని సరదాగా వుంది ''

రావులు గత్యంతరం లేక ఒప్పుకున్నాడు, ధర్మయ్య అడ్డగీత గీసి ముందుగా నిలబడ్డాడు అతని సరసన రావులు నిలబడ్డాడు ధర్మయ్య ఒన్ టూ త్రీ అన్నాడు రావులు పరుగు లంఘించాడు క్షణంలో ధర్మయ్యను దాటేసాడు రచ్చబండ సమీపిస్తుండగా ధర్మయ్య ''దొంగదొంగ'' అంటూ కేకలు పెట్టాడు

రావులు నిర్ఘాంతపోయి నిలబడి పోయాడు రచ్చబండ దగ్గర వెన్నెల్లో దేశ రాజకీయాలు చర్చించుకుంటున్న ఊరి పెద్దలు రావుల్ని చుట్టు ముట్టారు నలుగురూ నానా రకాలుగా అన్నారు

''తిన్న యింటికే కన్నం వేస్తావురా లత్కుకోరోడా!''

''సంవత్సరం నుంచి నమ్మకంగా వుంది ఇందుకా?''

'నమ్మించి గొంతుకనులిమేందుకా? '

''ఇంకానయం, నగలు నట్రా పట్టుకుపోలా?''

''ఇలాంటి వాళ్ళకు దేహ శుద్ధి చేయాల్సిందే! మాస్తారేంటిరా, చింతమానుకు కట్టేయ్యండి ఇక ఈ జన్మలో వీడు ఇలాంటి పని చేయడు ఊళ్ళో ఉన్న దొంగనాయాళ్ళకూ బుద్ధి వస్తుంది ''

పానకాలు అక్కడే వున్నాడు వాడి కళ్ళు చమ్మగా వున్నాయి ఇన్నాళ్ళకు ధర్మయ్య పాపం పండే రోజు వచ్చింది రావులు ద్వారా తన కసి తీర్చుకోగలడు అందుకే అన్నాడు

'మనం వీడిమీద చెయ్యి చేసుకుంటే పోలీసోళ్ళతో పెద్ద గొడవౌతుంది వాణ్ణి లోపలకు తొయ్యటం అటుంచి మనందర్ని చువ్వలా లెక్కపెట్టమంటారు నా మాటవిని వీణ్ణి పోలీసుస్టేషనుకు పట్టుకు పోదాం వాళ్ళే చూసుకుంటారు '

అందరికీ పానకాలు సలహా నచ్చింది సర్పంచంటే ఎవ్వరికీ ఏ మాత్రం సదభిప్రాయం లేదు ఆయన గురించి అనవసరంగా పోలీసు కేసులో ఇరుక్కోవటం యిష్టంలేదు అందుకే పానకాలు అభిప్రాయంతో అందరూ ఏకీభవించారు

రావులు ఇంకా షాక్ నుంచి తేరుకోలేదు దర్మయ్య మంచిగా వుంటూ ఎంత కుట్ర పన్నాడు మొదట్నుంచి రావులు అతణ్ని పరిశీలిస్తూనే ఉన్నాడు అతడు మెత్తని కత్తి తడి గుడ్డతో గొంతులు కోసేవాడు రాత్రింబవళ్ళు యింట్లో గొడ్డు చాకిరీ చేయించుకోవటమే కాకుండా క్వారీలో పని చేయించేవాడు దర్మయ్య ఎన్ని ఆగడాలు చేసినా, క్వారీ జనాన్ని ఎంత దోచుకున్నా కిమ్మనకుండా చూస్తూ ఉండిపోయాడు, క్వారీ కూలీలు ఎన్నో కష్టాలు పడుతూన్నా ధర్మయ్యతో గొడవపెట్టుకోవటం ప్రస్తుతానికి మంచిది కాదని మిన్నకున్నాడు ఇప్పుడు తనకే ఎసరు పెట్టాడు ఇతడి ఆగడాలకు ఫుల్‌స్టాప్ పెట్టేయాల్సిందే! ఆ తరుణం వచ్చేసింది

' మిస్టర్ ఎస్ ఐ ' ధర్మయ్య చాలా పెద్ద మనిషి సంఘంలో చాలా పేరున్న వాడు, క్వారీ కాంట్రాక్టరు వందలమంది కూలీలు క్వారీలో పని చేస్తుంటారు సంవత్సరాల తరబడి వాళ్ళచేత గొడ్డు చాకిరీ చేయిస్తూ అక్రమంగా లాబాలు సంపాయిస్తున్నాడు కూలి జనం పడే కష్టాలు యిన్నీ అన్నీ కావు అయినా వాళ్ళు పెదవి విప్పలేరు వాళ్ళకు అప్పులిచ్చి వడ్డీలకు వడ్డీ వేస్తూ వాళ్ళ కూలీ డబ్బంతా వడ్డీలకే జమకట్టుకుంటాడు వాళ్ళకు గంజినీళ్ళు కూడా గతి లేకుండా చేస్తున్నాడు అతని నిజస్వరూపం బయట పెట్టేందుకు అతని దగ్గర పాలేరుగా చేరాను ' అంటూ తన గుర్తింపు కార్డు చూపించాడు, రావులుగా నటిస్తున్న ఇన్వెస్టిగేషన్ డిపార్టుమెంట్ ఇన్స్పెక్టరు

ఇప్పుడు ఆశ్చర్యపోవటం ఎస్ ఐ వంతు, ఆ తర్వాత దర్మయ్య వంతు

ఈ సంఘటన జరిగిన తర్వాత క్వారీ కూలీలకు స్వాతంత్ర్యం అంటే ఏమిటో తెలిసింది చెర ఎలా వుంటుందో దర్మయ్యకు తెలిసింది ☐